చిత్తూరు జిల్లాలో రెండు నీటిపారుదల ప్రాజెక్టులకు శంకుస్థాపన —4 వ పేజీ

ఆంధ్రపత్రిక

అరకులోయ పట్టు పరిశ్రమ అభివృద్ధికి రెండున్నర లక్షలు మంజూరు —5 వ పేజీ

318871

THE ANDHRA PATRIKA MADRAS. సంపుటం 41. సంచిక 123 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO బుధవారం 4-8-1954 Reg. No.M. 1118 6 పేజీలు వెల 1 అణా.

ఆగస్టు 14న ఫ్రెంచి ఇండియానుంచి నిష్క్రమణకు ఫ్రాన్సు నిర్ణయం

ఆగ్నేయాసియా వ్యవస్థలో కొలంబో సభ రాజ్యాలు వేగిరపడి చేరకూడదు

—సింహళ ప్రధాని సందేశం

కొలంబో, ఆగస్టు 2 : ఆగ్నేయాసియా రక్షణ వ్యవస్థను నెలకొల్పాలని పశ్చిమరాజ్యాలు చేస్తున్న ప్రతిపాదనను చర్చించే నిమిత్తం వీలయితే సెప్టెంబర్ నెలలో రంగూన్‌లో సమావేశం కావలసిందని సింహళ ప్రభుత్వం నేడు కొలంబో సభ రాజ్యాలన్నిటికీ ప్రతిపాదించింది. ఈ సందేశాలను ఇండియా, బర్మా, ఇండోనేషియా, పాకిస్థాన్ ప్రధానులకు సింహళ ప్రధాని స్వయంగా పంపిస్తూ త్వరపడి ఈ ఒప్పందంలో చేరటంకానీ, తొందరపాటుతో వ్యవహరించటం కానీ కూడదని హెచ్చరిక చేశారు.

సింహళ ప్రధాని కొటేలవల ఈ విషయమై పి. టి. ఐ. విలేఖరికి ఈ క్రింది అంశాలు తెలియజేశారు.

"నలుగురు ప్రధానులకూ నేను సమావేశాన్ని ప్రతిపాదిస్తూ సందేశాలు పంపించాను. వాటితోపాటే, మనం త్వరపడి ఆగ్నేయాసియారక్షణ ఒప్పందంలో చేరటంకానీ, త్వరపడి మరి విధంగానయినా పనిచేయటంకానీ పనికిరాదని హెచ్చరించాను. మనదేశుల్లో 60 కోట్ల ప్రజలధివివ్యత్తు ఉన్నది కనుక ఈ జాగ్రత్తఅవసరం. అదీకాక, మనలో ఒకటయిన ఇండియా ఇప్పుడు ఇండోచైనా యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘాధ్యక్షత అనే క్లిష్టభాధ్యతను మోస్తున్నది. ఆ భారాన్ని మరింత చేసే పనిని జేసినీ మనం చేయకూడదని నేను హెచ్చరిక చేశాను.

ఏమయినా, మనమంతా ఒకచోట కలిసి ఈ విషయాన్ని చర్చించి, ఏమి చేయాలో ఒక సమాధానానికి రావాలని ప్రతిపాదించాను. సెప్టెంబర్‌లో రంగూన్‌లో సమావేశంఅయితే బాగుంటుందనీ, బర్మాకు అక్కడ సమావేశం జరిగే వీలులేకపోతే, కొలంబోలో జరిపే వీలుందనీ చెప్పాను ..."

అగ్నేయాసియా రక్షణ వ్యవస్థ ... [illegible]

ఇండియా ఈ ఒప్పందంలో చేరటానికి విరోధించిన సింహళ ప్రభుత్వ ... [illegible]

ఢిల్లీ వ్యాఖ్య

ఢిల్లీ ... కొలంబో సభ రాజ్యాల ప్రధానులతో ... [illegible]

'సూయజ్ సమస్యపరిష్కారమైంది కాబట్టి ఇక అరబ్ ఆశయాల సాఫల్యానికి ఈజిప్టు కృషి చేస్తుంది'

—ప్రధాని నజీర్ వ్యక్తీకరణ

కైరో, ఆగస్టు 2: సూయజ్ సమస్య పరిష్కారమైపోయింది కాబట్టి, ఇంక అరబ్, ముస్లిం రాజ్యాలన్నిటి ఆశయాలు సిద్ధించడానికి ఈజిప్టు తోడ్పడుతుంది ... [illegible]

సేలంవద్ద భూకంపం

నష్టమేమీ లేదు

మదరాసు, ఆగస్టు 2: సేలం పట్టణం, పరిసర ప్రాంతాలలో ... భూకంపం ... [illegible]

ఉత్తర బీహారులో వరదల బీభత్సం

8 వేల చదరపు మైళ్ల ప్రాంతంలో జలార్ణవం: 70 లక్షల ప్రజల దుస్థితి

పాట్నా, ఆగస్టు 2: జూలై 24 నుంచి కుంభవృష్టిగా కురుస్తున్న వర్షాలతోనూ, పొంగిపొర్లుతున్న నదులతోనూ ఉత్తరబీహార్ తిర్హుత్ డివిజన్‌లో 8 వేల చదరపుమైళ్ళ విస్తీర్ణం జలార్ణవమయిపోయింది. 70 లక్షలమంది ప్రజలు దీనిబాధకు గురిఅయినారని అధికార అంచనాలు తెలియజేస్తున్నట్లు ముజఫర్‌పూర్ నుంచి పి. టి. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు. ... [illegible]

మెక్కాలో ముస్లింనాయకుల సమ్మేళనం

కైరో, ఆగస్టు 2: ... [illegible]

గ్వాటిమాలాలో తిరిగి ఆర్మాస్ ప్రభుత్వంపై సైనికులతిరుగుబాటు

14 గంటల పోరాటానంతరం సర్దుబాటు

... [illegible]

గండకినది ముంపువల్ల బీహారులో నష్టం

పాట్నా, ఆగస్టు 1: ... [illegible]

అరణియార్ ప్రాజెక్టు

ఉజనీకి వాయిదా

... [illegible]

విజయవాడ మునిసిపల్ సరిహద్దుల విస్తరణ సమస్య

—పరిశీలనకు కమిటీ ఏర్పాటు

విజయవాడ, ఆగస్టు 2: ... [illegible]

మిగిలివున్న రెండు స్థావరాలు కారైకల్, పుదుచ్చేరీల ఖాళీకి సన్నాహం

ప్రత్యేక నౌకలలో ఫ్రెంచి యూరపియన్ అధికారుల ప్రయాణానికి ఏర్పాట్లు

పుదుచ్చేరి, ఆగస్టు 2 : భారత స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజునే-అనగా ఈ నెల 14-వ తేదినే,-ఫ్రెంచివారు పుదుచ్చేరి, కారైకాల్‌ల నుంచి నిష్క్రమించడానికి నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది.

ప్రస్తుతం భారతదేశంలో ఫ్రెంచివారి అధినంలో మిగిలివున్నవి ఈ రెండు స్థావరాలే.

ఈ వార్త ఈ మధ్యాహ్నం నగరం దశదిశలా వ్యాపించటంతోటే ఎక్కడ చూసినా ఒక్కటే సంతోషం, ఒక్కటే ఉత్సాహం.

గవర్నర్ మెనార్డ్ అధ్యక్షతను జరిగిన ప్రభుత్వ శాఖాధిపతుల సమావేశానంతరం ఈ వార్త క్షణంలో నగరమంతటా తెలిసిపోయింది.

ఆగస్టు 14-వ తేదీలోగానే ఫ్రెంచి, యూరోపియన్ ఉద్యోగులంతా ఈ స్థావరాలనుంచి వెళ్ళిపోవాలని చెప్పబడినట్లు విశ్వసనీయంగా తెలిసింది. వీరి కుటుంబాలను తీసుకుపోయేందుకు రెండుమూడు రోజులలో ఒక ఓడ వస్తుందనుకొంటున్నారు. ఉద్యోగులు మాత్రం 14-వ తేదీన అధికారం అప్పగింతపెట్టి ... [illegible]

... న్ని నిందించే నినాదాలు చేస్తూ నగర సంచారం చేసిన ఒకవ్యక్తి ఇవ్వాళ భారతప్రతినిధి క్షమాపణ చెప్పుకొంటానంటూ కార్యాలయానికి వెళ్ళాడు. నినాదాలు చేయవలసిందని తనకు డబ్బిచ్చి తాగుడు పోయించారని ఆతడన్నాడు. ఇవ్వాళ ఆ 'దొంగ' తనను తిరిగికొట్టారన్నాడు. ... [illegible]

దాడుల నాయకత్వాన వలంటీర్ దళం ఏర్పాటు

... [illegible]

విలాస వస్తువులకు గిరాకీ

... [illegible] (2 వ పేజీ చూడుడు)

అణుశక్తి వ్యవహారాల ప్రత్యేక శాఖపై ప్రధాని నెహ్రూ ఆధిపత్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 2 : అణుశక్తి వ్యవహారాలకై ప్రత్యేకంగా ఒక శాఖను ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది. దీని ఆధిపత్యం ప్రధాని నెహ్రూ వహిస్తారు. కేంద్రప్రభుత్వ వాణిజ్య శాఖ నేడు ఒక ప్రకటన చేసింది. ... [illegible]

బ్రిటన్‌లో అభివృద్ధి

లండన్, ఆగస్టు 1: ... [illegible]

"భారత ప్రభుత్వానికి ఏమీ తెలియదు"

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఫ్రెంచివారు పుదుచ్చేరి, కారైకాల్‌ల నుంచి నిష్క్రమించే విషయంలో ... [illegible]

రష్యన్, భారతరాయబార కార్యాలయాలు

తొలిసారిగా సైనికోద్యోగుల నియామకం

న్యూఢిల్లీ, ఆగస్టు 2: ఢిల్లీలోని సోవియట్ రాయబారి కార్యాలయానికీ, మాస్కోలోని భారత రాయబారి కార్యాలయానికీ ... [illegible]

హైద్రాబాద్ విచ్ఛిత్తికి తీర్మానం

అసెంబ్లీకి పీపుల్స్ ఫ్రంట్ నోటీసు

హైదరాబాదు, ఆగస్టు 2: ... [illegible]

పాకిస్థానుకు రిపబ్లిక్ ప్రతిపత్తి

పరిపత్తుకు అధికారం

కరాచీ, ఆగస్టు 2: ... [illegible]

గంటల పంచాంగం

శ్రీ జయ సం॥ శ్రావణ శు॥ పంచమి
1954 సం॥ ఆగస్టు 4 బుధవారం
...

ఆంధ్రపత్రిక

శ్రీ జయ సం॥ శ్రావణ శు॥ పంచమి
బుధవారం

పశ్చిమ రాజ్యముల బాధ్యతలు

ద్వితీయ ప్రపంచ సంగ్రామా నంతర ప్రపంచ చరిత్రలో 1954 వ సంవత్సరమున కొక ప్రత్యేకస్థానము ఏర్పడినది. అనేక సంవత్సరములుగ పరి...

క్రొత్త ఒడంబడికను కుదుర్చుకొనుటకు, ద్వితీయ ప్రపంచ సంగ్రామం పరిసమాప్తమైనప్పటినుండియు సంప్రతింపులు సాగుచున్నవి. ఏడు సంవత్సరములుగ సాగిన ఇండో-చైనా యుద్ధము పరిసమాప్తమైన విధముగనే, ఏడు సంవత్సరములుగ సాగిన బ్రిటన్-ఈజిప్టు సంప్రతింపులు ఫలప్రదమై ఆ రెండు దేశముల సఖ్యతకు, మధ్యప్రాచ్యశాంతికి దోహదము చేయగల ఒడంబడిక కుదిరినది. మధ్యప్రాచ్యములో అన్య దేశముల ఆధిపత్యమునకు ఈ ఒడంబడిక స్వస్తిచెప్పినది.

సూయజ్ సమస్య పరిష్కారమైన కొద్దికాలమునకే, అదేవిధముగ పర్షియా చమురు సమస్య కూడ అన్ని పక్షములకు తృప్తికరముగ పరిష్కారమైనది. సుడాన్, సూయజ్ సమస్యలు ఈజిప్టులోను, నూనె సమస్య పర్షియాలోను ప్రభుత్వ అస్థిరత్వమునకు, ప్రజలలో అశాంతికి కారణములైనవి. పర్షియా నూనె పరిశ్రమ పునరుద్ధరణ, ఆంగ్లో-ఇరానియన్ కంపెనీ పరిహారమునకు సంబంధించిన సమస్యలు పరిష్కారమగుటతో పర్షియా రాజకీయ పరిస్థితే...

కేరళ మంత్రివర్గంపై విశ్వాస ప్రకటన

22 వోట్ల మెజారిటీతో తీర్మానం గెలుపు

తిరువనంతపురం, ఆగస్టు 2: తిరు కొచ్చి శాసనసభ ఇవ్వాళ సమగ్ర చర్చానంతరం పట్టంతాణుపిళ్లే మంత్రివర్గంలో సంపూర్ణవిశ్వాసాన్ని వెల్లడించింది.

స్వతంత్రసభ్యుడు జోసెఫ్ చలికట్టు ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 62, ప్రతికూలంగా 40 ఓట్లు వచ్చాయి. ...

వేలుకూరు హత్య కేసు

ఒకనికి మరణ దండన: మరొకనికి 2 ఏండ్ల శిక్ష

చిత్తూరు ఆగస్టు 2. ఈ తాలూకా వేలుకూరు గ్రామం తాలూకు ఖూనీ కేసులో చిత్తూరు సెషన్సుజడ్జిగారు, 1 వ ముద్దాయికి మరణశిక్ష, 2వ ముద్దాయికి రెండు సం॥రాల కఠిన శిక్ష విధిస్తూ ఇవాళ తీర్పు చెప్పారు. ...

ట్యూనిస్ కొత్త ప్రధాని నియామకం

మంత్రివర్గంలో నియో దస్తూర్ పార్టీకి స్థానం?

ట్యూనిస్, ఆగస్టు 2: ట్యూనిస్ బే ఇవ్వాళ స్వతంత్ర జాతీయవాది తహార్ బెన్ అమార్‌ని ప్రధానిగా నియమించారు. ఈయన వ్యవసాయమండలి అధ్యక్షుడుగా వుంటున్నారు. ...

ఆసియాలో అమెరికా పన్నాగాలు

చైనాప్రధాని ఆరోపణ

హాంకాంగ్, ఆగస్టు 3. "ఆసియాలో ఏదో విధంగా తిరిగి కల్లోలాన్ని రెచ్చగొట్టటానికి అమెరికా సంకల్పించిందని, జెనీవా సమావేశంలోను, ఆ తరువాతను అమెరికా జరుపుతున్న చర్యలవల్ల తెలిసిపోతున్నది," అని చైనా ప్రధాని చౌఎన్‌లై నిన్న రాత్రి పెకింగులో ...

సంపాదకునకు లేఖలు

కలవపూడిలో మాజీ సైనికుల భూములు

... 1946 సం॥ లో ప్రభుత్వం ... 2,200 ఎకరముల ... 80,000/- ...

నవభారత నిర్మాణానికి ప్రజల కృషి

ప్రధాని నెహ్రూ ఉద్బోధ

రైల్వే ప్రయాణీకుల సౌకర్యాలు

అరు రైల్వేలలో ప్రత్యేక ఉద్యోగుల నియామకం

మైసూరులో ఎలక్ట్రో పింగాణి తయారు

కొత్త యంత్రాగారానికి శంకుస్థాపన

జపాను నుంచి ప్రవీణుల రాక

భారతపతాక నౌకకు కొత్త అధికారి

(ఆంధ్రపత్రిక విలేకరి)

శ్రీ వెంకటేశ్వర విశ్వకళా పరిషత్తు

ప్రారంభోత్సవ విషయమై సమాలోచనలు

మొరాకోలో గలాటా

గీతపనివారికి శిక్షలు

ఇండియానుంచి ఫ్రాన్సు నిష్క్రమించే సూచన

(1 వ పేజీ తరువాయి)

విలేసమాచారాలు

ఊరేగింపు కోటంకం

కౌమింటాంగ్ యుద్ధనౌకల దాడి

ఫార్మోజాతో సయాం మంతనాలు

రక్తపు ప్రసారాన్ని చూపే కొత్త యంత్రం

రాజమండ్రి ఉపాధ్యాయుడు కనిపెట్టిన వైనం

ఆయుర్వేద వైద్య విచారణ సంఘం నివేదిక సిద్ధం

నవారు నేతపరిశ్రమ

భైరవనతిప్ప ప్రాజెక్టు

రష్యాతో ఆర్థిక సహకారానికి యుగోస్లావియా సంసిద్ధత

మాస్కోకు నల్గురు వ్యవసాయోద్యోగుల ప్రయాణం

బెల్‌గ్రేడ్, అగస్టు 2: 1948 లో సోవియట్ యూనియన్‌తో తెగ తెంపులు చేసుకున్న తరవాత మొదటి సారిగా తిరిగి సోవియట్ యూనియన్‌తో ఆర్థిక సంబంధాలు నెలకొల్పుకునేందుకు యుగోస్లావియా ప్రయత్నిస్తున్నది.

మాస్కో వ్యవసాయ ప్రదర్శనం చూసేందుకు రావలసిందని సోవియట్ యూనియన్ పంపిన ఆహ్వానాన్ని అంగీకరించి, నలుగురు యుగోస్లావ్ వ్యవసాయోద్యోగులు మాస్కోకు బయలు దేరారని యుగో ప్రెస్ వార్తాసంస్థ తెలియజేసింది.

1948 లో కొమిన్‌ఫాం దేశాలు యుగోస్లావియాపై ఆర్థిక బహిష్కారం ప్రయోగించినవి కాని, ఈ ఏడే హంగరీ, జెకోస్లవేకియాలు యుగోస్లావియాతో వ్యాపార సంబంధాలను నెలకొల్పుకున్నవి.

బాల్కన్ సైనిక సంధికి అవరోధాలు

యుగోస్లావియాతో మైత్రికి అమెరికా విముఖత

అంకారా, ఆగస్టు 2: టర్కీ, గ్రీసు, యుగోస్లావియాల మధ్య గల స్నేహ ఒడంబడికను సంపూర్ణ సైనిక మైత్రీ బంధంగా మార్చుకోనేందుకు ఇటీవల జరిగిన యత్నాలు కొరగాకుండా పోతున్నట్లు తెలుస్తున్నది. దీనికి నిదర్శనం జులై 17-న ఈ మైత్రీ బంధంపై సంతకాలు జరగవలసి వుండగా అట్లా జరక్కపోవటమూ, ఎప్పుడు జరుగుతాయనే దానికి ఎవరివద్ద నుంచీ ఖచ్చితమైన జవాబు రాకపోవటమే.

ఈ అభిరోధానికి కారణం వెనక ఇటలీ అమెరికాలు వున్నవనీ, అవి ఉత్తర అట్లాంటిక్ ఒప్పందంలో భాగస్వాములైన టర్కీ గ్రీసులు అందులో భాగస్వామి కాని యుగోస్లావియాతో కట్టుబాట్లు చేసుకోవటానికి ఒప్పటం లేదనీ, ట్రీస్టీ సమస్యపై ఇటలీ యుగోస్లావియాల విభేదాలు, యుగోస్లావియా ఎంతవరకు కొంత నమ్మకానికి తగిన దేశం కాటమూ, గ్రీసు, టర్కీల పారంపర్య శత్రుత్వము కూడా ఇందుకు దోహదమైనవని తెలుస్తున్నది.

టర్కీ విదేశాంగ ఆలోచన పైన ఈ సంధికి అమెరికా ఎంతవరకు అనుకూలమో తెలుసుకోదలిచిందని, అందుకే వాషింగ్టన్‌లోని తన రాయబారినీ, సమితిలో తన శాశ్వత ప్రతినిధిని పిలిపించిందనీ అంటున్నారు.

విజయవాడ హోటల్ యజమానుల 'రిట్'

హైకోర్టులో దాఖలు

చంద్రగోళానికి మానవుని యాత్ర

అసాధ్యంకాదని శాస్త్రజ్ఞుల ప్రసంగాలు

ఇన్స్‌బరక్, ఆగస్టు 3: మానవుడు చంద్రగోళంవద్దకు వెళ్ళిరావటం ఇప్పుడు సాంకేతికమైన సమస్య యేమీకాదనీ, తగినంతడబ్బు, మానవబలగం ఉంటే యీ కాలంలోకూడా సాధ్యమేననీ ఆకాశం గురించి చర్చించే అంతర్జాతీయ కాంగ్రెస్ 5 వ సమావేశంలో ప్రొఫెసర్ హాన్స్ ఓబర్త్ అన్నారు. ఈయన ఆస్ట్రియా దేశస్థుడు. అందుకు అటువంటి సాంకేతిక ప్రవీణులు అవసరం. ఈ యాత్రలో తొలిమెట్టం ఆకాశంలో 625 మైళ్ళ యెత్తున ఒక కృతక ఉపగ్రహాన్ని సృష్టించాలి. అక్కడినుంచి ఆకాశ ఓడను పంపవచ్చు అని ఆయన అన్నారు. అమెరికన్ ప్రవీణుడు ఫ్రెడరిక్ దురాంట్ అటువంటి ఉపగ్రహాన్ని ఈ శతాబ్దంలో నిర్మించవచ్చునన్నారు.

పోలిష్ ప్రతినిధి రాక ఆలస్యం

ఢిల్లీలో ఇండో చైనా చర్చలు ఒకరోజు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 3: ఇండో చైనా యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘ సభ్యులైన భారత, కెనడా, పోలెండ్ ప్రతినిధుల సమావేశం ఈ మధ్యాహ్నం జరగవలసినది రేపు మధ్యాహ్నం 3-30 కి వాయిదా పడింది.

పోలెండ్ ప్రధాన ప్రతినిధి రాక ఆలస్యం కావటంవల్ల ఈ వాయిదా అవసరమైంది. ఆయన ఈ రాత్రి ఢిల్లీ చేరుతున్నారు.

కాంబోడియా, లావోస్, వియత్నాం, ఫ్రాన్సు ప్రతినిధి వర్గాలు లాంఛనరీత్యా విదేశా వ్యవహారాల శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్. ఆర్. పిళ్ళే, వి. కె. కృష్ణమీనన్‌లను కలుసుకొని ప్రాథమిక విషయాలగురించి మాట్లాడారు. ఈ మధ్యాహ్నం కెనడా, పోలెండు ప్రతినిధి వర్గాలను కూడా కలుసుకోవచ్చునను కొంటున్నారు.

యుద్ధవిరమణ పర్యవేక్షక సంఘపు తొలిజట్టు 6 వ తేదీ శుక్రవారంనాడు ఇండోచైనాకు బయలుదేరగలదని తెలుస్తున్నది. భారత ప్రభుత్వ కామన్వెల్తు వ్యవహారాల కార్యదర్శి ఎస్. దత్ దీనికి నాయకులుగా ఉంటారు. ఈయనేకాక డా॥ జె. ఎన్. ఖోస్లా, బ్రిగేడియర్ బి. ఎస్. భాగత్, జనరల్ శారదానంద్‌సింగ్ గార్లుకూడా ఈ తొలిజట్టులో వెడతారు.

వియత్నాం యుద్ధ విరమణ సంఘాధ్యక్షుడుగా లండన్‌లోని భారత హైకమిషనర్ ఎం. జె. దేశాయ్ ఎంచుకోబడ్డారు. కాంబోడియా పర్యవేక్షక...

మద్య నిషేధ శాసనోల్లంఘన

శ్రీ లచ్చన్నగారికి కాశేశ్వరరావుగారి సమాధానం

విజయవాడ, ఆగస్టు 2: మద్య నిషేధ శాసనోల్లంఘనగురించి లచ్చన్నగారు చేసిన ప్రకటనపై, విశాలాంధ్ర మహాసభ అధ్యక్షులు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారిలా వ్రాస్తున్నారు:

"శ్రీ గౌతు లచ్చన్న గారి ప్రకటన శాస్త్రముకాలేదు. నాజీ గీతపనివారు చేయుచున్న శాసన ధిక్కారముమద్య పాన నిషేధాన్ని రద్దుపరచి యథేచ్ఛగా కల్లుగీత గీసుకొని కల్లుసారా అమ్ముకునే హక్కు కొరకా? లేక బంజరు భూములలో ఎక్కువభాగము తమకేయిచ్చి మరి యితర విషయములా గూడా జీవనోపాధి కలిగించవలెనని ఆంధ్రప్రభుత్వమును ఒత్తిడి చేయుటకా? మద్యపాన నిషేధమును రద్దుపరచుటకే అయితే ఈ శాసనోల్లంఘనము కేవలము అవివేకమైనది. మద్యపాన నిషేధము అఖిలభారత సమస్య. అఖిలభారత కాంగ్రెసుకు అఖిలభారత ప్రభుత్వమునకు సంబంధించినది. పాతి మద్రాసు గవర్నమెంటు తెచ్చిపెట్టిన దానినే ఆంధ్రప్రభుత్వంకూడ అమలు జరుపుతున్నది. మద్రాసు, బొంబాయి ఉత్తరప్రదేశ, ఒరిస్సా మొదలయిన రాష్ట్రములలో అమలులో నున్నది. యీ వస్తు ఆంధ్ర ప్రజలలో త్రాగుడును మరల పునరుద్ధరించవలెనా వద్దా అనునది కేవలము కల్లుగీత పనివారలకు సంబంధించినది కాదు. అన్ని జాతుల అన్ని వర్గముల యోగక్షేమములకు సంబంధించినది. కల్లుగీతపనివారి జీవనోపాధి కొరకు గ్రామములో సైనా కల్లు సారా దుకాణాలు పెట్టడానికి ఇతరులందరు ఒప్పుకుంటారా? ఒప్పుకోరు. ఎరుకలవారికి ఏ వాదులకు జీవనోపాధి పోయినదని దొంగతనము బందిపోటు నిషేధించే చట్టాలను కళావతులకు జీవనోపాధి పోయినదని దేవాలయాలలో భోగం మేళములను నిషేధించే చట్టాలను రద్దుపరచటానికి ఆంధ్రజాతి ఒప్పుకోదు. ఈచట్టాన్ని సరిగా జయప్రదముగా అమలు జరగలేదనే కారణముచేతను, ఉద్యోగులు లంచం పుచ్చుకొని కేసులు పాడుచేస్తున్నారను కారణము చేతను యీచట్టాలను రద్దుపరచటాని కెవరును...

పశ్చిమ గోదావరిజిల్లాలో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం

రివెన్యూబోర్డు సభ్యుని పరిశీలన

ఏలూరు, ఆగస్టు 2: ఇటీవల కురిసిన కుంభవృష్టి కారణంగా నష్టపడినవారికి జరుగుతున్న సహాయ కార్యక్రమాన్నీ, దెబ్బతిన్న నీటివనర్లూ, రోడ్లు మొదలయినవాటి మరమ్మత్తు కార్యక్రమాలనూ పరిశీలించడానికిగాను ఆంధ్ర రెవిన్యూబోర్డు సభ్యుడు కె. ఎమ్. ఉన్నితన్‌గారు కలకత్తా మెయిలులో నిన్న ఇక్కడికి వచ్చారు.

జిల్లాకలెక్టరు శ్రీ డి. సింహాద్రి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు శ్రీ జి. నరసింహాస్వామిగారలు వెంటరా ఉదయమే శ్రీ ఉన్నితన్ దూబచర్ల మీదుగా రామారావుపేట పెళ్ళిదొడ్లలో వెల్లవాడ, నారాయణపురం చెరువులనూ, చేబ్రోలు-గణపవరం రోడ్డునూ, ఆ ప్రాంతంలోని పొలాలకు సంభవించిన నష్టాలనూ చూచారు.

నేటిఉదయం భీమడోలుమీదుగా కైకరంపెళ్ళి ఏలూరు కాలువగండ్లూ, కొలను అక్విడక్టుకు కలిగిననష్టాలనూ చూచారు. కైకరంలో హరిజనవాడ వల్ల మునిగిపోయిందనీ ఆ పల్లెను అక్కడనుంచి తరలించి ఎత్తయిన మరో ప్రదేశంలో నిర్మించుకొనే సౌకర్యం కలిపించవలసిందిగా అక్కడి హరిజనులు శ్రీ ఉన్నితన్ను అభ్యర్థించారు.

ఈ విషయం సానుభూతితో పరిశీలిస్తామని శ్రీ ఉన్నితన్ వారికి చెప్పారు. హరిజనవాడను తరలించుకొంటామని హరిజనులు చెబుతున్న స్థలాన్ని శ్రీ ఉన్నితన్ చూచారు.

భీమడోలు అక్విడక్టుకు పడిపోయిన ప్రక్కగోడ నిర్మించడానికి కొంతి కాలం పడుతుంది. కనుక ప్రస్తుతం తాత్కాలికంగా ఒక గోడను నిర్మించి కాలవను మామూలుగా వదలడానికి వీలుగా చేయబడిన ఏర్పాట్లను రెవిన్యూ బోర్డు సభ్యుడు పరిశీలించారు:

ఈ అతివృష్టివల్ల ఇండ్లు నష్టపడ్డ వారిని 3 తరగతులుగా విభజించారు. (1) ఇండ్లు పూర్తిగా కొట్టుకుపోయిన వారు (2) కూలిపోయిన ఇండ్లవారు (3) కూలిపోకుండా ఇండ్లు నష్టపడ్డ వారు. ఈ 3 తరగతుల వారికీ, వారు హరిజనులయితే పైన వివరించబడిన...

చురుగ్గా జరుగుతున్నది.

జగన్నాథపురం, మూగవపురంగోడ్ పెదనింద్ర కొలనుగోడ్లు, చిననింద్ర కొలను తోకలపలిగోడ్లు, భీమడోలు-చేబ్రోలుగోడ్లకు అవసరమయిన మరమ్మతులు వెంటనే చేయించవలసిందిగా హైవేస్ ఇంజనీరును ఆదేశించారు.

ఈ అతివృష్టి కారణంగా ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం తాలూకాలలో మొత్తం 77,161 ఎకరాలకు ముంపుప్రమాదం సంభవించిందనీ, ఇందులో 66,645 ఎకరాలు ముంపువచ్చే సరికే సాగుబడిఅయిన భూమి అనీ, ముంపు తగ్గినతరువాత ఇందులో 10787 ఎకరాలలో తిరిగి ఊడ్పవలసిన అవసరం కలిగిందనీ, 7651 ఎకరాలలో రెండవ సారి ఊడ్పడం జరిగిందనీ, ఇంకా 2062 ఎకరాలలో మాత్రం ఊడ్పుజరగవలసి ఉన్నదనీ తెలిసింది. స్వ. వి.

పాతపట్నం జాతీయ వికాస కేంద్రం

ప్రారంభించాలని శ్రీలక్ష్మణదాసు అభ్యర్థన

కర్నూలు, అగస్టు 3: పాతపట్నం కాంగ్రెసు శాసనసభ్యుడు లుకలాపు లక్ష్మణదాసుగారు స్థానిక స్వపరిపాలనా మంత్రికి ఒక విజ్ఞప్తిని పమర్పిస్తూ తమప్రాంతంలోని యీక్రింది రోడ్లను మరమ్మతు చెయ్యమని విశాఖపట్టణం జిల్లాబోర్డును ఆదేశించాలని కోరారు.

తెంపేరు-హీరమండలంరోడ్డు, తెంపేరు-పాతపట్నంరోడ్డు, నేరుల-ముఖలింగంరోడ్డు, పర్లాకిమిడి-కోమనపల్లి రోడ్డు, గోవిలి-టెక్కలిపట్నం రోడ్డులు పేర్కొన్నారు.

తంతి, రోడ్డు, విద్యాసౌకర్యాలు లేని పాతపట్నంతాలూకాను జాతీయ వికాసకేంద్రంగా చేర్చాలని అభివృద్ధి శాఖామంత్రి సంజీవయ్యగారిని కోరారు.

శ్రీ సంజీవరెడ్డిగారికి పుత్తూరులో స్వాగతం

సాహిత్య గోష్ఠి

ఇండియాలోని పోర్చుగీస్ స్థావరాలు

అర్జెంటినాకు మొర

బ్యునోస్ ఎరిస్, ఆగస్టు 2. అర్జెంటినాకు పోర్చుగల్ మంత్రి సెనార్ జోస్ బ్రాసిల్ రాడ్రిగో ఇవాళ అర్జెంటినా విదేశాంగమంత్రి సెనార్ జెరోనిమో రెమోరినోను కలుసుకొని ఇండియాలోని పోర్చుగీసు వలసలలో నానాటికి తీవ్రంగా పరిణమిస్తున్న పరిస్థితులను గురించి నివేదించాడు.

అర్జెంటినా మంత్రి తరువాత విలేకరులతో మాట్లాడుతూ, ఇండియాలోని వలసల పరిస్థితిపట్ల తన ఆందోళనను వెలిబుచ్చి వాటి సమస్య శాంతియుతంగా పరిష్కరించబడ గలదనే ఆశాభావాన్ని వ్యక్తపరచానని తెలియచేశారు.

ఢిల్లీలో ప్రదర్శనలపట్ల ఆక్షేపణ

లిస్బన్, అగస్టు 3: గత ఆదివారంనాడు ఢిల్లీలోని పోర్చుగీసు ప్రతినిధి కార్యాలయం ఎదుట సుమారు 100 మంది గుమికూడి వ్యతిరేక ప్రదర్శనలు జరిపినందుకు భారత ప్రభుత్వానికి తీవ్ర అధిక్షేపణ తెలియచేయనలసిందని పోర్చుగీసు ప్రభుత్వం, ఢిల్లీలోని తమ ప్రతినిధికి ఆదేశించినదని పోర్చుగల్ విదేశాంగశాఖ చేసిన ప్రకటించింది.

తమ కార్యాలయ భవన ద్వారాన్ని పగలగొట్టడానికి ప్రదర్శకులు ప్రయత్నించారనీ, అతరువాత కొన్ని కరపత్రాలను నౌకర్లద్వారా పోర్చుగీసు ప్రతినిధికి పంపారనీ వాటిని అప్రతినిధి తిప్పి పంపేశాడనీ, పోర్చుగల్ విదేశాంగ ప్రకటనలో పేర్కొనబడింది.

చాలమంది పోలీసులు దగ్గరలోనే ఉండి ప్రదర్శనలను చూస్తూ ఊరుకున్నారని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

గోవాలో సంస్కరణలకు జాతీయ కాంగ్రెస్ హామీ

బెల్గాం, ఆగస్టు 2: గోవా విమోచనమయిన వెంటనే, భూసంస్కరణలూ విద్యా సంస్కరణలూ అమలు జరుపుతామని గోవా జాతీయ కాంగ్రెసు నేడు ఆరు లక్షలమంది గోవా జాతీయులకు హామీ ఇస్తూ కరపత్రాలు పంచింది.

దయాలో సంరంభం

తిండి గింజల ధరల పెరుగుదల

మంబై వదిలి వెళ్లేవారు

అం జేర్పించాలో 100 మంది

శతఘ్నులు పేల్చాలని ఉత్తర్వు

సెల్వాసాలో కర్ఫ్యూ ఉత్తర్వు అమలు

వలంటీర్ల చర్య

సెల్వాసా, అగస్టు 2: అగాధ దుమంటికీ దళ వలంటీర్లు నేటి ఉదయం 11 గంటలకు సెల్వాసాను ఆక్రమించారు. పరిపాలకుని కార్యాలయంపైనా పోలీసు ఠాణాపైనా భారతపతాకలు ప్రతిష్ఠించారు. సాయంత్రం అయ్యేసరికి సెల్వాసా పాలనకు ఒక యంత్రాంగం నెలకొల్పారు.

వలంటీర్లు వచ్చేసరికే సెల్వాసా పరిపాలకుడు ఫిడెల్గో పోలీసు దళాధిపతి సెగటో, మేజస్ట్రీటు ఫిగ్యురోలు పరారీ అయిపోయారు, ఓ మెషీన్ గన్ లూ, 6 స్టెన్ గన్ లూ, ఖజానా సొమ్ము అష్టఎనభై వేల రూపాయిలూ తీసుకుని ఒక జీపుకారులో వారు పారిపోయినట్లు తెలుస్తోంది.

సెల్వాసా పరిపాలకుడు ఫిడెల్గో భార్య, "కంట్రాక్టర్" అని పిలువబడుతున్న ఒక బొంబాయి వర్తకుడూ, అతడి భార్యా ఇప్పుడు వలంటీర్ల అధీనంలో ఉన్నట్లు తెలుస్తోంది.

సెల్వాసా స్వాధీనంకాగానే వలంటీర్లు ఖజానాకు తాళంవేసి సీలు చేశారు.

కర్ఫ్యూ అమలు

సెల్వాసానుంచి పారిపోయిన పోర్చుగీసు అధికారులూ పోలీసులు తిరిగి దాడిచేసే ప్రమాదం సంభవించవచ్చు ననే అభిప్రాయంతో, సెల్వాసాలో నిన్న మధ్యాహ్నం 3 గంటలనుంచి ఉదయం 6 గంటలవరకూ వలంటీర్లు కర్ఫ్యూ విధించారు.

పోర్చుగీసు అధికారులు పోతూ పోతూ సెల్వాసాలో ఉన్న వార్తా ప్రసారయంత్రాన్ని ధ్వంసం చేసి పోయారట.

నగరంలో ప్రశాంత పరిస్థితులు

వాపి, అగస్టు 3: సెల్వాసాలో వలంటీర్లు నిన్నరాత్రి విధించిన కర్ఫ్యూను నేటి ఉదయం తొలగించారు. ఇప్పుడు అంతటా ప్రశాంతంగా ఉంది.

పారిపోయిన పోర్చుగీసు అధికారులనూ, పోలీసులనూ పట్టుకోడానికై నేటి ఉదయంనుంచి వలంటీర్లు అన్వేషణ సాగిస్తున్నారు.

సెల్వాసాకు యీశాన్యంగా వున్న గ్రామాలలో వీరు తలదాచుకున్నారని ఇప్పటికి వచ్చినవార్తలు తెలుపు...

రెండు తెలుగు రాష్ట్రాల నిర్మాణం

అంజయ్యగారి విమర్శ

కలప వర్తకుని ఆత్మహత్య

ముంగురువర్తకుల అరెస్టు

గాడ్విన్ ఆస్టెన్ శిఖరారోహణం

ప్రపంచ బ్యాంకు నిపుణుల సంఘం

త్వరలో కరాచీకి రానున్న సూచన

కరాచీ, అగస్టు 3: పాకిస్థాన్ అవసరాలకు తగినంతగా జలాలు లభింప చేయడానికై ఒక పథకం వేసేనిమిత్తం ప్రపంచబ్యాంకుచే నియమించబడగల ఒక నిపుణులసంఘం అనతికాలంలోనే ఇక్కడకు రాగలదని 'టైమ్స్ ఆఫ్ కరాచీ' పత్రిక నేడు వెల్లడించింది.

ఇప్పటి నీటిపారుదల ఏర్పాట్లకు విచ్ఛిన్నంగానూ భంగంకలుగదని ప్రపంచ బ్యాంకు తమకు హామీఇచ్చేట్లయితే, సింధు నదీజలాలపై బ్యాంకు ప్రతిపాదనలను అంగీకరించడానికి పాక్ ప్రభుత్వం సుముఖత్వం ప్రదర్శించినట్లు తెలుస్తున్నదని ఈ పత్రిక వ్రాసింది.

బ్యాంకు ప్రతిపాదనలు అమలు జరపడంవల్ల, భవిష్యత్తులో, పాకిస్థాన్ వ్యవసాయాభివృద్ధి పథకాలకు ఎట్టి ఆటంకాలూ కలుగరాదనికూడా పాకిస్థాన్ స్పష్టపరచినట్లు తెలుస్తున్నది.

మద్రాసు ఆంధ్ర బాలానంద సంఘం

మదరాసు, అగస్టు 2 ఆంధ్ర బాలానంద సంఘ కేంద్ర కార్యాలయమును ఆంధ్రరాష్ట్ర విద్యామంత్రిగారగు గౌ॥ శ్రీ యస్. బి. పి. పట్టాభిరామారావుగారు జులై 28 వ తేదీని సందర్శించారు. వారు రాగానే బాలబాలికలు వారికి హైహ్. ద్వాగత చెప్పిరి పిమ్మట సంఘ యజమానులు వారిని కేంద్రకార్యాలయములోనివివిధవిభాగములు చూపి, సంఘ కార్యకలాపలను వివరపరచిరి. శ్రీ దావినోద వస్తువులు, నాటక సంగీత రికార్డులు ...


రోడ్లకు ఆటంకాలు

టిక్కెట్లులేని ప్రయాణికులు

ఖర్గపురం ఆంధ్ర రచయితల సంఘం

నగల దొంగతనం

"ప్రసిద్ధిచెందిన"



"... అలారం"


కళ్యాణ్ క్రాస్‌వర్డ్స్,
రాజా టాకీస్ బిల్డింగ్స్, నెల్లూరు. N.A.

సవరణ

జూలై 31 ఆంధ్రపత్రిక 4-వ పేజీలో వైకుంఠ పెనీవారి ప్రకటనలో 1-వ పోటీ ఫలితము అను దానిని సవరించి 2-వ పోటీ ఫలితము అని గమనించవలెను.

గమనిక

గత 100-వ బంపర్ పోటీయందు మొదటి బహుమతిపొందిన ముగ్గురిలో ఇద్దరు బహుమతి డబ్బు పొందినారు. మరి ఒకరు శ్రీమతి లక్ష్మీకాంతం అమ్మాళ్, పసుపోలు, గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా అను విలాసము గలవారు ఇదివరకు తమ మొదటి బహుమతిని పొందుటకు రాలేదు. ...



భావదేవరపల్లి మండపాకల బంజర్లు

ప్రదేశరైతు కాంగ్రెసు కార్యదర్శుల విజ్ఞప్తి

కర్నూలు, ఆగస్టు 3: కృష్ణా జిల్లాలోని భావదేవరపల్లి, మండపాకల గ్రామాలలోని బంజరు భూములను భూములులేని వెనుకబడిన తరగతుల ప్రజలకు కేటాయించాలని ఆంధ్ర ప్రదేశ రైతు కాంగ్రెసు కార్యదర్శులు ... రెవిన్యూ మంత్రిని అభ్యర్థించారు.

మొత్తం 11 వందల 25 ఎకరాలలో 354 ఎకరాలు మాత్రమే సైనికులకు కేటాయించబడిందనీ, మిగిలిన భూమిని ...

కాళింగి రిజర్వాయర్

శ్రీ పి. రంగారెడ్డిగారిచే శంకుస్థాపన

కాళహస్తి, ఆగస్టు 2: "ప్రభుత్వం ప్రారంభించిన ఇరిగేషన్ స్కీములవల్ల నష్టపడేవారికి ప్రభుత్వం నష్టపరిహారం ఇస్తుంది. ఈ శ్రేయస్సుదృష్ట్యా సే ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ఇంజనీరింగ్ ఉద్యోగులతో ప్రజలు సహకరించాలి" అని కండ్లూరు గ్రామ సమీపంలో కాళంగి రిజర్వాయరు శంకుస్థాపనోత్సవం సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షతవహిస్తూ ఉప ...

5 వేల ఎకరాలు సాగుకు తెచ్చేమల్లిమడుగుప్రాజెక్టు

ఉపముఖ్యమంత్రిచే శంకుస్థాపన: ఆహార స్వయంసమృద్ధి సాధించాలని ఉద్బోధ

కాళహస్తి, ఆగస్టు 2: "..బతులాది రూపాయలను విదేశాలనుంచి ఆహారధాన్యాలు తెప్పించడానికి అనవసరంగా ఖర్చుచేయవలసిం అవసరంలేకుండా ఆహారధాన్యాల విషయంలో స్వయం సంపూర్ణతను సాధించడకు ప్రభుత్వ విధానం. ఆంధ్రప్రభుత్వంవారు ప్రారంభించిన 17 మైనర్ ఇరిగేషన్ స్కీములనూ 1955 లోగా పూర్తిచేయువలసి ఉన్నది" అని నిన్న మధ్యాహ్నం శ్రీనివాసపురం సమీపంలో మల్లిమడుగు ప్రాజెక్టుకు శంకుస్థాపన జరుపుతూ ఉపముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారు అన్నారు.

ఈ సందర్భంలో పార్లమెంటు సభ్యుడు ఎ. బలరామిరెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగింది. బలరామరెడ్డిగారు సభలో ప్రసంగిస్తూ ఈ ఆనకట్ట నిర్మాణం వల్ల కొన్ని గ్రామాలకు నీటి పారుదల సౌకర్యం ఉండదన్న భయం నిరాధారమన్నారు. ఆ గ్రామాలలో మొత్తం 4500 ఎకరాలకు ఈ స్కీము వల్ల నీళ్లు సప్లయి కాగలవు. ...

చెరకు కనీసధర

మణుగుకు 1-12-0 నిర్ణయించాలని అభ్యర్థన

విజయవాడ, జులై 31: ఆంధ్రరాష్ట్రంలో పండదారు చెరకుపండించే ...

దొంగకరెన్సీ నోట్లతో మోసం

కొత్తగూడెంలో ఇద్దరి అరెస్టు

కొత్తగూడెం, జూలై 31: ఇక్కడికి 3 మైళ్ళ దూరానవున్న రామవరంలో దొంగకరెన్సీనోట్లతో మోసం సాగించిన నేరానికి ఇక్కడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఫ్రాంక్లిన్ గారు సబ్ ఇన్‌స్పెక్టర్ నారాయణరావుగారి సహకారంతో తెనాలి (ఆంధ్ర) తాలూకా ఎల్లప్రగడకు చెందిన పెను మత్స గోపాలకృష్ణరాజూ, రాజోలు వాస్తవ్యుడు కొరుకూరి సుబ్బారావు అనే ఇద్దరిని ఐ. పి. సి. 54, 550 సెక్షన్ల క్రింద అరెస్టుచేశారు.

పోలీసుదర్యాప్తు జరుగుతున్నది.

నౌడూరు దొమ్మీ కేసు

18 మందికి జావినాను

...

నడిపూడి గ్రామస్తునికి శిక్ష

...

బళ్లారిలో దొంగతనం

...

యువతిని రక్షించిన పోలీసు ఉద్యోగి

...

ఆత్మహత్యా ప్రయత్నం

...

రాష్ట్రవార్తలు

సూళ్లూరుపేట

హోర్డు హైస్కూలులో జాతీయ ప్రణాళిక ఋణం సందర్భంలో జూలై 29 న ఒక సభ జరిగింది. కలెక్టరుగారు ఉపాధ్యాయులు ప్రసంగించారు. వెంటనే రు 29 వేలు వసూలైనవి. శ్రీ ఎస్. నాగభూషణరావుగారు సభ కార్యక్రమం జయప్రదంగా నిర్వహించుటకు కృషిచేశారు.

ప్యాపలి

...

నిడదవోలు

...

జమ్మలమడుగు

...

హిరమండలం

...

శ్రీకాకుళం

...

యలమంచిలి

...

పార్వతీపురం

...

పెదకూరపాడు

...

చీరాల ప్రభుత్వ ఆసుపత్రి

మరోచోటికి మార్చాలని సలహాసంఘం విజ్ఞప్తి


చీరాల, జూలై 29: చీరాల గవర్నమెంటు ఆసుపత్రి సలహాసంఘం నిన్న చీరాల మ్యునిసిపల్ కౌన్సిలర్ శ్రీ పోటుమర్తి ఉపేంద్రదు శర్మగారి అధ్యక్షతన సమావేశమై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఎట్టి అభివృద్ధి చేయుటకు వీలు లేనందున సదరు ఆసుపత్రిని మరియొక విశాలమగు ప్రదేశమునకు మార్చుమని జిల్లా ప్లానింగు కమిటీని కోరుచూనూ, స్థానిక ఆసుపత్రిలో లేడీ డాక్టరుపదవి చేయబడినందున ఆమె స్థానంలో మరియొక లేడీ డాక్టరును వెంటనే నియామకం చేయవలెనని ...

డాII పి. తిరుమలరావుగారు

...

దక్షిణ రైల్వే

...





అరకులోయ పట్టు పరిశ్రమాభివృద్ధి

షెడ్యూల్డుజాతుల సలహా సంఘంచే 2 లక్షల 47 వేల రూపాయల మంజూరు

(స్వకీయ విలేఖరి)

భద్రాచలం, జూలై 28: ఆంధ్ర లోని ఏజెన్సీ ప్రాంతాల పునరుద్ధరణ కార్యక్రమాలకు కేంద్రం కేటాయించిన మొత్తం నుంచి విశాఖజిల్లాలోని అరకు లోయపట్టుపరిశ్రమాభివృద్ధికి (సేరికల్చర్) రెండులక్షల నలభైఏడు వేల రూపాయలను నిన్న ఇక్కడ శ్రీ వేటి విశ్వనాథంగారి అధ్యక్షతన సమావేశమైన షెడ్యూల్డు జాతుల సలహాదారుల సంఘం మంజూరు చేసిందని తెలుస్తున్నది.

అరకులోయలో గల పట్టు ఉత్పత్తి క్షేత్రానికిగాను దాదాపు వంద ఎకరాల భూమిని సంపాదించటం జరుగుతుందని కూడా భావించబడుతోంది.

విశాఖపట్టణం జిల్లాలోని అరకు లోయలో అయిదేళ్ళకు పూర్వమే ప్రారంభించబడిన ప్రభుత్వ పట్టు ఉత్పత్తి నమూనా క్షేత్రంలో ఇటీవల మంచి ఫలితాలు వచ్చాయి. గవర్నర్ శ్రీ శ్రీప్రకాశ, గవర్నర్ శ్రీ ఎమ్. త్రివేదీ, రాష్ట్రపతి, కేంద్ర మంత్రులు ప్రశంసించి, కొండజాతులలో కుటీర పరిశ్రమగా దీనిని పెంపొందిసే బాగా ...

జగ్గయ్యపేట పంచాయతీ

మున్సిపాలిటీగా మార్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

జగ్గయ్యపేట, జూలై 31: స్థానిక పంచాయతీబోర్డువారు నిన్న సాయంత్రము పంచాయతీ ఆఫీసునందు శ్రీ సామినేని విశ్వనాథంగారి అధ్యక్షతన సమావేశమై అడిషనల్ జిల్లాపంచాయతీ ఆఫీసరుగారు, యీ పంచాయతీని మున్సిపాల్టీగా చేయుటకు సూచనలు పంపవలసినదిగా పంపిన లేఖ నను సరించి తిరుమలగిరి, చిలకల్లు, అనుమంచిపల్లె, షేరు మహమ్మద్ పేట, జయంతిపురం, బలుసుపాడు, కపుతావారి అగ్రహారం, తొర్రగుంటపాలెం, త్రిపురవరం గ్రామములు జగ్గయ్యపేట పంచాయతీహద్దులకు 8 మైళ్ళలోపల వున్నవనియు, సదరు గ్రామములకు విడిగా పంచాయతీలు లేవనియు, యీ గ్రామములు ...

టెక్కలిలో ఇండ్ల పన్ను

తగ్గించాలని పౌరసభ విజ్ఞప్తి

టెక్కలి, ఆగస్టు 1: అద్దెల ప్రాతిపదికగా పంచాయతీబోర్డువారు ఇండ్ల పన్ను విధించే పద్ధతికి అసమ్మతి తెలుపుతూ, అనివార్యంగా ఇండపన్ను ను ఎక్కువ చేయవలసివస్తే నూటికి 6¼ రూపాయల చొప్పున మాత్రమే పెంచవలసిందిగా అభ్యర్థించుచూ కిందటి నెల 28 వ తేదీన ఇక్కడ జరిగిన పౌరసభలో తీర్మానించారు. సమావేశానికి టెక్కలితాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సంజీవిరాజారావుగారు అధ్యక్షత వహించారు. ఇండ్ల పన్ను తగ్గించే విషయం గురించి ప్రత్యేకశ్రద్ధ వహించవలసిందిగా టెక్కలి పంచాయతీబోర్డుకూ, ప్రభుత్వానికీ విజ్ఞప్తి చేస్తూ ఇక తీర్మానం చేశారు. ఈ తీర్మానాల సందర్భంలో కృషి చెయ్యడానికిగాను తాలూకా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సంజీవిరాజారావుగారు అధ్యక్షుడుగా శ్రీ బి. ఎమ్. రెడ్డి, రత్నాల రామచంద్రచౌదరి, డాక్టరు భానుసాహు, గజారావ్ నీలకంఠం పట్నాయక్, టంకాల విశ్వనాథంగారలు సభ్యులుగా ఒక ఉపసంఘాన్ని నియమించారు. మరిముగ్గురు సభ్యులను చేర్చుకునే అధికారం ఆ సంఘానికి ఇచ్చారు. పంచాయతీబోర్డుతోనూ, ప్రభుత్వంతోనూ ఈ విషయంగురించి అవసరమయిన సంప్రదింపులు జరిపే అధికారం ఆ సంఘానికి ...

సంవత్సరాంతంలోగా వెనుకబడిన జాతులకమీషన్ నివేదికసమర్పణ

కర్నూల్లో కాకా కలేల్కరు ప్రకటన: ఆంధ్రరాష్ట్రంలో కమీషన్ పర్యటన ప్రారంభం

కర్నూలు, ఆగస్టు 2: శ్రీ కాకా సాహెబ్ కలేల్కర్ ఇవాళ పి. టి. ఐ. విలేఖరితో మాట్లాడుతూ పై సెలాఖరుతో తమ దర్యాప్తు ముగించి, తాము తమ నివేదికను ప్రభుత్వానికి ఈవిడాది ఆఖరులోగా సమర్పించగలమని ఆశిస్తున్నామన్నారు.

కమీషన్ ఇంతవరకు 18 రాష్ట్రాలను సందర్శించారు. మిగిలిన మద్రాసు, మధ్యప్రదేశ్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్, కాశ్మీర్ రాష్ట్రాలు పై సెలాఖరులోగా పూర్తికావచ్చని ఆశిస్తున్నారు.

ఆంధ్రలో పర్యటన పూర్తికాగానే మధ్యప్రదేశ్ కు కమీషన్ వెడుతుంది.

శ్రీ కలేల్కర్ మాట్లాడుతూ కమీషన్ కార్యక్రమం సంతృప్తికరంగా కొనసాగుతోందనీ, దేశంలోని చాలా భాగంలో పర్యటించి కొన్ని తాత్కాలిక నిర్ణయాలకు కమీషన్ వచ్చిందనీ, ఈ కమీషన్ షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తరగతులువినా, మిగతా వెనుకబడిన తరగతుల సంగతి మాత్రమే పరిశీలిస్తుందనీ, షెడ్యూల్డు తరగతులకూ, షెడ్యూల్డు జాతులకూ భారత ప్రభుత్వం ప్రత్యేక కమీషనర్ ను నియమించిందనీ అన్నారు.

వెనుకబడిన తరగతులకు సంబంధించిన వివరాలన్నీ కమీషన్ కు అంద ...

పశ్చిమగోదావరిజిల్లా పత్రికారచయితలసంఘం

కర్నూలుకు ఆగమనం

వెనుకబడిన ప్రజలసమస్య

ప్రభుత్వంపై రిట్ పిటీషన్

ఆంధ్ర హైకోర్టు అనుమతి

మద్రాస్ సహకార పాలసప్లయి సంఘం

రజతోత్సవసభలో ప్రముఖుల ప్రశంసలు

మదరాసు, ఆగస్టు 2: మదరాసు సహకార పాలసప్లయి యూనియన్ రజతోత్సవం నిన్న సాయంత్రం అయనావరంలో జరుపబడింది. మదరాసు గవర్నరు శ్రీ ప్రకాశ్ గారు అధ్యక్షత వహించినారు.

మదరాసు ప్రభుత్వ ఆరోగ్యమంత్రి శ్రీ ఏ. బి. శెట్టిగారు ఉత్సవాన్ని ప్రారంభింపచేస్తూ ఎరుకంచేరీ యందు ప్రథమముగా వెయ్యి పాడిపశువులతో వందపాలవాళ్ళ కాలనీనొకదానినిస్థాపించటానికి ఒకపథకాన్ని ప్రభుత్వం ఆమోదించి యున్నదని ప్రకటించారు.

పాలయూనియన్ స్థాపకులైన శ్రీ శ్రీ డి. బి. కే. దైవశిఖామణి మొదల్యారు చిత్రపటమును రివిన్యూమంత్రి శ్రీ మాణిక్యవేలునాయకర్ గారు ఆవిష్కరించారు.

గీతపనివారల ఉద్యమం

విరమించాలని నిర్వాణ కార్యకర్తల అభ్యర్థన

వేటపాలెం పంచాయితీ బోర్డు: ఉపాధ్యక్షుని ఎన్నిక

బాపట్ల తాలూకా రాజకీయబాధితుల సంఘం


తెలుగులో ప్రభుత్వ వ్యవహారాలు

శ్రీకాకుళంజిల్లా వయోజన విద్యాసంఘం

జూదపువాడినందుకు శిక్షలు

ఆంధ్ర దేవాదాయ కమిషనర్






మద్రాసు సహకార పాల సరఫరా సంఘ రజతోత్సవానికి (అయనవరంలో) 1 వ తేదీన అధ్యక్షత వహించిన మద్రాసు గవర్నర్ శ్రీ శ్రీ ప్రకాశ ప్రసంగించినప్పటి ఫోటో.

రేడియో

గురువారం, ఆగస్టు 5

విజయవాడ



ఉప ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారికి పుత్తూరు పంచాయితీబోర్డు స్వాగతమిచ్చినప్పటి ఫోటో.

తెలుగు సంక్షిప్త లేఖనం, టైప్ రైటింగ్ కమిటీ నివేదిక

విద్యామంత్రికి సమర్పణ: ప్రధాన సూచనలు

(స్వకీయ విలేఖరి)

కర్నూలు, ఆగస్టు 3: తెలుగు షార్టుహేండు, టైపురైటింగ్ కమిటీ వారు ఇవాళ ఉదయం విద్యామంత్రి పట్టాభి రామారావు గారికి తమ నివేదికను సమర్పించారు. ఈ కమిటీ వారు వారికి ఇంతవరకు చేరిన తెలుగు షార్టుహేండు పుస్తకములలో ఏ ఒక్కటి ప్రామాణిక గ్రంథముగా సూచించుటకు వీలు కలుగ లేదని చెప్పి, కమిటీ ...

తెలుగు షార్టుహేండ్, టైపురైటింగు స్కూళ్ళను స్థాపించుటకు ఒక ప్రణాళికను సూచించుటకు వేమూరి నారాయణమూర్తి గారి అధ్యక్షతన ప్రభుత్వం ఇదివరకు ఒక సంఘాన్ని నియమించింది. దీనిలో శ్రీయుతులు ఇరంకి కూర్మ నారాయణ, పారుపూడి సత్యనారాయణ, జొన్నలగడ్డ బాపేశ్వరశర్మ, కొడాలి ఆంజనేయులు, ఆంధ్ర శాసనసభ ...

తెలంగాణా కమ్యూనిస్టు మహాసభ ఉపసంఘాల ఎన్నిక

హైదరాబాద్, ఆగస్టు 2: పద్మాలుగెంప్లెకు పిమ్మట తోటలో లిపావిగా తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ మహాసభ గత సాయంత్రం హైదరాబాద్ గూడాలో జరిగింది. 134 మంది ప్రతినిధులున్ను, 15 మంది సౌహార్ద ప్రతినిధులున్ను ఈ సమావేశానికి హాజరైనారు. భారత కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రసంఘ కార్యదర్శి చంద్రశేఖరరావుగారు ఎర్రజెండా ఎగురవేశారు.

తెలంగాణా కమ్యూనిస్టుపార్టీ ప్రతిపాదనపైన శ్రీ సి హెచ్. లక్ష్మీనరసింహయ్య, అరుట్ల లక్ష్మీనరసింహారెడ్డి, టి. సత్యనారాయణ, సయ్యద్ కాశిం, అమృతలాల్ అనే అయిదుగురి ...

విజయనగరం రాజా భూములు

హైకోర్టులో రిట్ దరఖాస్తు

హైదరాబాదులో సమితి వార్షికోత్సవం

కరివేన గ్రామం

ప్రభుత్వ ప్రకటన

కర్నూలు, ఆగస్టు 3: కరివేన గ్రామం విషయంలో ప్రభుత్వం ఇలా ఒక ప్రకటన చేసింది.

"మద్రాసు జమీందారీ చట్టంకింద నందికొట్కూరు తాలూకాలోని కరివేన గ్రామాన్ని ఈనాం ఎస్టేటుగా చిత్తూరు సెటిల్‌మెంటు ఆఫీసర్ ప్రకటించారు. అందువల్ల, ఆ గ్రామం శిస్తు తగ్గింపు చట్టంక్రింద ప్రకటించబడింది. కాని ప్రభుత్వం గ్రామాన్ని స్వాధీన పర్చుకోలేదు. సెటిల్‌మెంటు ఆఫీసరు నిర్ణయంపై శ్రోత్రియందార్లు ఎస్టేట్లరద్దు ట్రిబ్యూనల్‌కు అపీలు చేశారు. ట్రిబ్యూనల్ ఈనాం ఎస్టేటు కాదని ప్రకటించింది.

"ఆ తర్వాత శోత్రియందారులు శిస్తు తగ్గింపు కూడా గ్రామానికి వర్తించరాదని దావా వేసి, ఇంజక్షన్ పిటిషన్ వేశారు. ఈ విషయం డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో ఇంకా విచారణలో ఉంది.

"సెటిల్‌మెంటు ఆఫీసరు ఈ తీర్పు ఉమీద ఆధారపడి రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తున్నారు. ఎస్టేట్ల రద్దు ట్రిబ్యూనల్ తీర్పు దృష్ట్యా ప్రభుత్వం ఈ గ్రామాన్ని స్వాధీనపర్చుకో వీలులేదని, కోర్టులో ఉన్న దావా దృష్ట్యా శిస్తు తగ్గింపు చట్టంక్రిందకు గ్రామాన్ని తేవటం లేదని ప్రభుత్వం రైతులకు స్పష్టపరచదలచింది."

మద్రాసు వార్తలు

ట్రిప్లికేన్ ఆంధ్రుల సమావేశం

మద్రాసు, ఆగస్టు 2: ట్రిప్లికేన్‌లోను పరిసరాల్లోను వుండే ఆంధ్రులు యూనియన్ అక్బర్ సాహిబ్ వీధిలోని 34 నెంబరు ఇంటిలో సమావేశమై "తెలుగు సమాజం" యేర్పాటు చేయాలని నిర్ణయించారు. శ్రీ ఆర్. డి. శర్మ ...

కేసరి హైస్కూలు విద్యార్థుల సారస్వత సంఘం

క్రీడారంగం

ఆంధ్రకు ఏకైక హాకీ సంస్థ అవసరం

చర్యతీసుకోవాలని తిరుపతి సంఘం విజ్ఞప్తి

తిరుపతి, ఆగస్టు 1: ఆంధ్రరాష్ట్రంలో ప్రస్తుతం ఆంధ్ర రాష్ట్ర హాకీ సంస్థ అన్న పేరుతో 3 చోట్ల సంఘాలు ఉన్నవి. ఒకటి మదనపల్లిలోను, రెండవది కర్నూలులోనూ, మూడవది తిరుపతిలోను ఉన్నవి. ఈ 3 సంస్థల ప్రతినిధులనూ సమావేశపరచి, ఆంధ్ర రాష్ట్రానికి ఏకైక సంస్థను నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేయవలసిందిగా మద్రాసు హాకీ ఎసోసియేషన్ కార్యదర్శిని కోరటానికి తిరుపతి హాకీ సంఘం నిన్న ఇక్కడ నిశ్చయించింది.

ఆంధ్రలో అధికారరీత్యా ప్రత్యేక హాకీ సంఘం ఏర్పాటయ్యేవరకూ, ఆంధ్ర ప్రాంతం మద్రాసు హాకీ సంఘ ఆధ్వర్యంకిందనే ఉంటుంది.

ఆంధ్ర హాకీ సంస్థకొరకు ప్రస్తావించి తిరుపతిలో నేడు ... చెయ్యటానికిగాను మదనపల్లి వారితో సమాధానం కుదిర్చేందుకు సంప్రదింపులు జరిపే అధికారాన్ని ఎం. కృష్ణస్వామిగారికి ఇస్తూ తిరుపతి హాకీ సంఘం తీర్మానించింది.

ఆఫ్‌సైడ్ అయినప్పుడు 25 గజాల్లో 'బుల్లీ' ఇవ్వటానికి బదులు (ఫ్రీహిట్) ను ప్రవేశపెట్టబడిన కొత్త నియమాన్ని సెప్టెంబరులో తాము జరపబోయే బాబురెడ్డి మెమోరియల్ టూర్నమెంటులో పరీక్షించి చూసేందుకు కూడా తీర్మానించింది. ఆ పోటీలను జరిపేందుకు ఇ. మునుస్వామినాయుడు, ఎం. కృష్ణస్వామిగార్లతో ఒక కమిటి ఏర్పాటయింది. ఆ టూర్నమెంట్ సందర్భంలో రాష్ట్రంలోని హాకీ అభిమానుల సమ్మేళన నొకదానిని జరిపేందుకు కూడా నిశ్చయించింది. స్వ. వి.

నేషనల్ ఫుట్‌బాల్ సెమీఫైనల్సుకు బొంబాయి

ఒక గోలుతో మద్రాసు ఓటమి

మద్రాసు, ఆగస్టు 3: ఇక్కడ జరుగుతున్న సంతోష్ ట్రోఫీ నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నిన్న బొంబాయి తీవ్రమయినపోటీలో మద్రాసును ఓడించి సెమీఫైనల్సులో ప్రవేశించింది. ఆట మొదలైన 5-వ నిమిషంలోనే బొంబాయి ఒక్క గోలు చేసింది. మళ్లీ ఆట చివరవరకూ ఎవ్వరూ గోలుచేయలేక పోయినారు. తిరిగి దెబ్బతీయటానికి మద్రాసుజట్టు విశ్వప్రయత్నం చేసింది కాని, బొంబాయి గోలర్ సంజీవ, ఫుల్‌బాక్ పాపెన్‌లు పర్వతాలవలె నిలిచి అడుగించారు.

బొంబాయి, మద్రాసులు జులై 31 వ తేదీన చెరొక గోలుతో డ్రా చేసి వున్నవి.

ఆట మొదటి సగంలో బొంబాయి ఫార్వర్డులు అన్ని విధాలా పైచేయిగా ఉన్నారు. మద్రాసు ఫార్వర్డులకు పొందిక కుదరలేదు. అప్పుడు ఒక్క గోలుకన్నా ఎక్కువ కాలేదంటే, మద్రాసు బాక్ మురుగేశన్ ... అని చెప్పవలసి వుంటుంది.

మద్రాసు జట్టు గెంటెన సగంలో పట్టుదలతో విజృంభించింది. కాని మద్రాస్ సెంటర్ ఫార్వర్డ్ తంగరాజ్‌ను బొంబాయి ఆటగాళ్ళు ఎప్పుడూ కనిపెట్టే ఉన్నారు. అప్పుడప్పుడు కొంత సేపటికి తంగరాజ్ లెఫ్ట్ అవుట్ స్థానంలోకి మారాడు. దీనితోపాటు బొంబాయివాళ్లు ఏమీ మార్పుచేసుకో లేదు. ఈ మార్పు జరిగినప్పటినుంచీ, మద్రాస్ జట్టు అకస్మాత్తుగా బొంబాయి గోలుపై దాడివిధానికి జరిపింది. కాని ప్రతిసారీ, లెఫ్ట్‌ఫుల్ బాక్ పాపెన్, రైట్ బాక్ సోమన్, గోలర్ సంజీవ, ఎవరో ఒకరు మహాద్భుతంగా నిలిచి దీనిని విఫలం చేశారు. బొంబాయి ఫార్వర్డులుకూడా మళ్లీ గోలుచేసే అవకాశం రకపోయినా, తిరుగోలును కాపాడుకోవటంలో మంచి లాఘవం చూపించి, దెబ్బతీశారు.

ఆట రెండో సగంలో 17 వ నిమిషంలో బొంబాయి గోలుదగ్గర హోరాహోరి పోరాటం జరిగింది. తంగరాజ్ బంతిని గోలుమీదికి తన్నాడు. కాని సంజీవ బయటికి కొట్టివేశాడు. ఈ వాడావుడిలో తంగరాజ్ కిందపడిపోయినాడు. కాని అదుర్దాతో అతడు కాస్సూచేయబోయి ఒక్కసారి విసిరాడు బంతిగోలులోకి పోయింది.

జనం అంతా గోలు అయిందని గొల్లుమన్నారు. కాని పక్కనే ఉన్న రెఫరీ, తంగరాజ్ చేత్తో బంతి వేసినట్లు నిర్ణయించి, ఫ్రీకిక్ ఇప్పించాడు. దీనికి జనం కోపం తెచ్చుకుని అల్లరిచేశారు. కొందరు రాళ్లుకూడా విసిరారు. అప్పుడు తంగరాజ్ స్వయంగా లైనువెంబడి నడిచి జనాన్ని సర్దిచెప్పవలసివచ్చింది.

ఆట చివరి క్షణాల్లో బొంబాయి మరొక గోలు చేసేట్లు కనిపించింది కాని, చెయ్యలేదు.

మద్రాసు ఫార్వర్డ్సులో తంగరాజ్, బొంబాయి ఫార్వర్డ్సులో పారబ్, గన్‌సాల్వెజ్‌లు బాగా ఆడారు. గన్‌సాల్వెజ్, పారబ్, గాంబర్‌లు కలిసి బొంబాయి తరఫున గోలును సాధించారు.

బొంబాయి—సంజీవ (గోలర్—కాప్టెన్), పాపెన్ (లెఫ్ట్‌బాక్), సోమన్ (రైట్ బాక్), శంకర్ (లెఫ్ట్ హాఫ్), గులాబ్ సింగ్ (సెంటర్ హాఫ్) నారాయణ్ (రైట్ హాఫ్), గన్‌సాల్వెజ్ (లెఫ్ట్ అవుట్), పారబ్ (లెఫ్ట్ ఇన్), బల్లూ (సెంటర్ ఫార్వర్డ్), డిసూజా (రైట్ ఇన్), గాంబర్ (రైట్ అవుటు).

మద్రాసు-మూర్తి (గోలర్), అంజనేయులు, బాలగోపాల్, లెమూర్, అళగిరిస్వామి, సౌందరరాజ్, కిట్టు, తణికాచలం, తంగరాజ్ (కాప్టెన్), జనార్దన్, మల్లిక్.

హైదరాబాద్ ప్రతినిధి మొయినుద్దీన్ అజాం రెఫరీగా వ్యవహరించారు.

రేపు 3-45 నుంచి అస్సాం-సాయుధ బలాలకు రెండవసారి పోటి, 5-15 నుంచి పంజాబ్-ఒరిస్సా పోటీజరుగుతుంది.

మద్రాసులో వర్షం

మదరాసు, ఆగస్టు 2: ఈ రోజున మదరాసునందు ఆకాశం మేఘావృతమై కొద్దిగా అప్పుడప్పుడు జల్లుకురిసింది. సూర్యరశ్మి ప్రొద్దునుండి ఉండలేదు. నిన్న రాత్రి 9 సెంట్లవాన కురిసినది.

పార్లమెంటు భవన అలంకరణ సంఘం

సికింద్రాబాదు, ఆగస్టు 3: పార్లమెంటు భవనాలను తీర్చిదిద్ది సింగారించడానికై స్వీకరు ఏర్పాటుచేసిన సంఘంలో ఒకరుగా హైదరాబాదు ప్రభుత్వ చిత్రకళాశాల ప్రిన్సిపాలు నియమింపబడినట్లు తెలుస్తున్నది.

మదరాసు ధరలు

మదరాసు, ఆగస్టు 3.

బంగారు-వెండి నేటి మధ్యాహ్నం 1 గంటకు ధరలు 1-కి ఎప్వరుబొమ్మ సేల్సుటాక్సుతో సహా రు. 58 2.0

పెట్లుబంగారం తులం	రు.	87-14-0
మూడు బంగారు	రు.	86-8-0
సీమవెండి తులం100కి రెడి	రు.	156-8.0
చిల్లర ధర	రు.	1-11-0

వేరుశనగ

(531 పౌ॥ 1-కి ఎప్సుకోసా సిద్ధంగులు మిషిన్-సేల్సుటాక్సుతో సహా) రు. 125-128-0-0

వేరుశెనగనూనె ఎప్సు పిల్లర్ బిలో 8% (500పౌ.) రెడి చిల్లరధర రు. 247-248

బెంకాయనూనె (37½ పౌనులు)

అంబుమార్కు	రు.	29-8-9
ఎం. ఎస్. బ్రాండ్ విశ్వా		29-8-9
రాజా బ్రాండ్	రు.	28-8-9

ఆముదం

తిరుపత్తూరు (500 పౌ) రు. 200-0-0

పంచదార

ప్యారీ	(2 అందరు)	84-0-9
జపాన్	(66 పౌ)	25-0-9
జర్మనీ	(223 పౌ)	81-0-9

ఆదోని ప్రత్తి

వేరుశనగ మార్కెట్టు ధరలు

ఆదోని, ఆగస్టు 2: జులై 31 వ తేదీతో అంతమైనవారంలో యిక్కడ ప్రత్తి, వేరుశనగ ధర లిలావున్నవి:

ప్రత్తి: 392 పౌనుల అరపుట్టి ముంగారి రు. 113-0-0, ఫారం 114-116-0-0, లక్ష్మి 138-141 రూ.

దూది 392 పౌ॥ అరపుట్టి ముంగారి రు. 255-260, ఫారం 820-829 రూ. లక్ష్మి 859-867. రూ.

వేరుశెనగ: కె. జి. 28 పౌలు బస్తా 4-8-0 నుండి 5-8-0.

కోరమాండల్స్ 5-2-0, 5-7-0

వేరుశెనగ గింజలు: 531 పౌనులు 132 నుండి 137.

బొంబాయిమార్కెట్

బొంబాయి, ఆగస్టు 3: ఇవాళ బొంబాయి వెండి బంగారు మార్కెట్

వెండి (100 తు.)	158-1-0
బంగారం (1 తు.)	86-11-0
సావరిన్	57 9 0

కలకత్తా మార్కెట్ ధరలు: 158-6-0 86-4-0; 57-0-0.

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.